క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి జగనన్న కృషి



గుంటూరు రూరల్: ప్రతి గ్రామం అభివృద్ధికి శక్తి వంచనలేకుండా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 26వ డివిజన్ అంకిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. గ్రామంలోని తాగునీటి చెరువు, చెరువు చుట్టు జరుగుతున్న వాకింగ్ ట్రాక్ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

ఆర్‌వీఆర్‌జేసీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

గుంటూరు రూరల్: పౌరుని స్వేచ్ఛ, ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడినప్పుడే స్వాతంత్య్ర సమరయోధులకు మనం అందించే నిజమైన ఘననివాళి అని తహసీల్దార్ కాటమరాజు వెంకట గోపాలకృష్ణ పేర్కొన్నారు. చౌడవరం గ్రామంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జెండా వందనం చేసి మాట్లాడారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్ గోపాలకృష్ణ, ట్రజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిప్స్ కళాశాలలో...

ప్రతి విద్యార్థి సమాజాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని చేబ్రోలు తహసీల్దారు గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం 75వ రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా చౌడవరం గ్రామంలోని చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలోని వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతి సీఎం జగన్‌తోనే సాధ్యం



గుంటూరు రూరల్: బీసీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయగలిగిన నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రత్తిపాడు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఏటుకూరులోని నియోజకవర్గ కార్యాలయంలో బీసీల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలోనే బీసీలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం ఒక్కసారి ఆలోచించాలని కోరారు. మరోసారి సీఎం జగనన్నను అందరం ఆశీర్వదించాలని, అప్పుడే బీసీల ప్రగతి ఉన్నత స్థితికి చేరుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక 4 లక్షలకుపైగా ఉద్యోగావకాశాలు కల్పించిందని, దీంతోపాటు బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, బ్యాంకులు, ఇతర కాంపిటీటివ్ ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారని చెప్పారు. బీసీ యువత వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. బీసీ వర్గాల కోసం బ్యాంకు లింకేజీ రుణాలను అత్యంత సులభరీతితో అందించారని, వీటి ద్వారా జీవన స్థితిగతులను మార్చుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

ఘనంగా వివా పాఠశాల వార్షికోత్సవం



పెదకాకాని: దేశంలో స్వేచ్ఛగా జీవించ గల హక్కును మనకు రాజ్యాంగం అందజేసిందని లెఫ్టినెంట్ కల్నల్ ఎస్‌వీఎస్ సుదర్శన్ అన్నారు. పెదకాకాని మండలం, నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం వివా ది స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకలు, గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్నల్ సుదర్శన్ మాట్లాడారు. వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నదే వివా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముందుగా గణతంత్ర దినోత్సవం, వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సీసీ విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. వార్షికోత్సవ వేడుకలు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించారు. వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, గీతాలు విశేషంగా అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక లఘునాటిక నాన్న నాతో ఉంటావా విశేషంగా ఆకట్టుకుంది. సైన్స్ ఎగ్జిబిషన్, చిత్రకళలు విద్యార్థులలోని ప్రతిభను తెలియజేశాయి. పాఠశాల వార్షిక ప్రణాళికను డైరెక్టర్ ఎల్‌టీ కమాండర్ కె.శ్రీనివాసరావు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, మామిళ్ళపల్లి వేదవాణి, డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కేఎస్ రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, ఐబీ ప్రోగ్రాం సంధానకర్త కె.మాధవి, సీబీఎస్‌ఈ సంధానకర్త జ్యోతి మెటిల్లా, సీనియర్ సెకండరీ సంధానకర్త లక్ష్మీభాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పెదనందిపాడు ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకల్లో ఎంపీపీ శ్రీనివాసరావు



పెదకాకాని పోలీస్‌స్టేషన్‌ల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సెల్యూట్ చేస్తున్న సీఐ వీరాస్వామి



వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు

గ్రామ గ్రామాన మువ్వన్నెల పతాక రెపరెపలు

- మహనీయుల త్యాగాలు శ్లాఘనీయం
- ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

పెదకాకాని: భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చిన రోజును పురస్కరించుకొని రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నామని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని మండలంలో 75వ గణతంత్ర వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెదకాకాని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ముందుగా మహాత్మాగాంధీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. ఎంపీడీవో మల్లేశ్వరరావు తెలిపారు. విద్యార్థులతో కలిసి జాతీయగీతాన్ని ఆలపించి వేడుకలు జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, శివాలయం, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పీహెచ్‌సీలు, రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ జరుపుకున్నారు. తహసీల్దార్ పి.రత్నం, ట్రిబ్యునల్ చైర్మన్ కేవీఎల్ హరినాథ్, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, ఎంఈఓ డి.బలిరాం, సీఐ కొమ్మనబోయిన వీరాస్వామి, శివాలయం ఏసీ నల్లకాల్వ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ శంకరరావు, అధికారులు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పెదనందిపాడు: భారతదేశ 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ ఆఫీసుల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఎస్‌ఐ అబ్దుల్ రెహమాన్ ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజగోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ టి.హెప్సిబా, వైస్ ఎంపీపీ షేక్ ఖాశింబీ, మండల కన్వీనర్ షేక్ ఖాశింపీరా, ఎంఈవో పి.జాకబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే మస్తాన్ వలి, సర్పంచ్ దాసరి పద్మారావు, వైస్ సర్పంచ్ దివ్వి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శాంతిలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజలకు, సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థులతో కమిషనర్ నయీం అహ్మద్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చేబ్రోలు: విద్యార్థులు భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని దేశాభివృద్ధికి కృషి చేయాలని చేబ్రోలు తహసీల్దారు కేవీ గోపాలకృష్ణ అన్నారు. చేబ్రోలు మండలంలో శుక్రవారం వివిధ చోట్ల 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. తహసీల్దారు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఆయా చోట్ల గణతంత్ర దినోత్సవ విశేషాలను, త్యాగమూర్తుల పోరాటాల గురించి ప్రజాప్రతినిధులు, అధికారులు తెలియజేశారు.

పెదనందిపాడు

ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో..

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ, కోశాధికారి ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు



విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్

ప్రత్తిపాడు: మువ్వన్నెల పతాకం మురిసిపోయింది. రిపబ్లిక్ డే సందర్భంగా ఊరువాడా జాతి పతాకం సగర్వంగా రెపరెపలాడింది. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.సిద్ధార్థ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ శ్రీరమ్య అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైష్ణవాలయం పక్కన ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో పంచాయతీ కార్యాలయంలో, స్థానిక ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యదర్శి రవి జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ షేక్ పర్వీన్ సుల్తానా, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. లేమల్లెపాడులోని ప్రాథమిక పాఠశాలలోని గణతంత్ర దినోత్సవ సంబరాల్లో అదే గ్రామానికి చెందిన చిత్రకారుడు రాపర్ల వినోద్‌చౌదరిని సత్కరించారు. సర్పంచ్ శివపార్వతి కృష్ణారావు, హెచ్ఎం పసుపులేటి శ్రీధర్ గ్రామస్తులు పాల్గొన్నారు. కొత్తమల్లాయపాలెం, పాతమల్లాయపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద రిపబ్లిక్ డే వేడుకల్లో సెక్రటరీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. నడింపాలెం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు వద్ద గాంధీజీ విగ్రహానికి సెక్రటరీ ఖాజా, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో నివాళులర్పించారు.

- కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

పొన్నూరు: పొన్నూరు పట్టణ, మండలంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులకు, పాఠశాలల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

- మున్సిపల్ కార్యాలయంలో..కమిషనర్ నయీం అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. మేనేజర్ వెంకట్రావు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.
- నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శివలక్ష్మీ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- నిడుబ్రోలు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్, కల్చరల్ అసోసియేషన్ నాయకులు రత్నరాజు, సుబ్బారావు, సురేష్, పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగ పరిచయం..ప్రాథమిక హక్కులు అనే అంశంపై అవగాహన కల్పించారు.స్కూల్ హెచ్ఎం రాఘవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాకుమానులో గణతంత్ర దినోత్సవం

కాకుమాను: మండలంలోని గ్రామాలలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.ప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

మండల పరిషత్ కార్యాలయం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం, మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, ఎంపీటీసీలు కానుగుల పరమేశ్వరరావు, జూపూడి ఏసేబు, ఎంఈఓలు కేఎఫ్ కెనడీ, విజయ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం చాలా గొప్పది

గుంటూరు రూరల్: ఇతర దేశాలతో పోల్చుకుంటే భారత రాజ్యాంగం చాలా గొప్పదని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు తెలిపారు. శుక్రవారం లాలుపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 75వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ తదితరులున్నారు.

స్వాతంత్య్ర సమరయోధులు మనకు మార్గదర్శకులు: ఎంపీపీ

ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక తలమానికమని ఎన్నో సంస్కృతులు సంప్రదాయాలతో ఐకమత్యంగా ఉంటుందని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి తెలిపారు. శుక్రవారం 75వ రిపబ్లిక్ డే వేడుకలను రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, ఇంటూరి అంజిరెడ్డి పాల్గొన్నారు.

పెదపలకలూరులో...

సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషిచేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని పెదపలకలూరు వార్డు సచివాలయం వద్ద 75వ రిపబ్లిక్‌డే వేడుకలను నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి చిన్నారులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అంకిరెడ్డిపాలెంలో...

స్వాతంత్య్ర సమరయోధులను స్మరించుకోవటం పుణ్యమని 26వ డివిజన్ కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి తెలిపారు. డివిజన్ పరిధిలోని సచివాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి చిన్నారులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో శ్యామల బ్రహ్మారెడ్డి, సచివాలయం సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ వద్ద గాంధీ విగ్రహానికి నివాళి



మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో ప్రజా ప్రతినిధులు,అధికారులు



తహసీల్దార్ కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు



జెండా వందన సమర్పణ చేస్తున్న జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము



మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళి

సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

- ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్
- నియోజకవర్గం కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు

గుంటూరు రూరల్: సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ శక్తి కృషిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఏటుకూరులోని నియోజకవర్గ కార్యాలయంలో 75వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిపారు. జెండా వందనం చేసి స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లలో పేదలను పట్టించుకుని వారి అభివృద్ధికి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని తెలిపారు. స్వాతంత్య్రం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనులను ప్రతి ఒక్కరూ మార్గదర్శకులుగా తీసుకోవాలన్నారు. 30 లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు నిధులు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా ముందుకు సాగాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అఖండ మెజారిటీతో గెలిపించుకుని జగనన్నకు గిఫ్ట్‌గా ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రతి కార్యకర్త తనకు సహాయ సహకారాలు అందించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జెండా వందన సమర్పణ చేస్తున్న సమన్వయకర్త కిరణ్‌కుమార్ తదితరులు

ఎస్సీ ఉద్యోగులు జెండా ఆవిష్కరించకూడదా సారూ..

- పంచాయతీ కార్యదర్శిపై టీడీపీ సర్పంచ్ జులుం
- నువ్వు కాదు.. నేనే ఆవిష్కరిస్తా.. అలా అయితేనే వస్తానంటూ హూంకరింపు
- గణతంత్ర దినోత్సవం నాడు అధికారులు మాత్రమే ఎగురవెయ్యాలని చెప్పినా చెవికెక్కించుకోని వైనం
- హడావుడిగా వచ్చి తానే జెండా ఎగరేసిన టీడీపీ సర్పంచ్

ప్రత్తిపాడు: రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజే.. రాజ్యాంగ పరంగా ఉద్యోగులకు సంక్రమించిన హక్కులను కాలరాశాడు ఓ టీడీపీ సర్పంచ్. ఎస్సీలు జాతీయ జెండాను ఆవిష్కరించకూడదన్నట్లుగా.. మహిళా సెక్రటరీకి అవకాశమివ్వకుండా హడావుడిగా తానే జెండాను ఆవిష్కరించి ఆ సర్పంచ్ తన దర్పాన్ని ప్రదర్శించాడు. పూర్తి వివరాలు ఇలా.. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శ్వేత జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగానే ఆ గ్రామ సర్పంచ్ వీరమల్లేశ్వరరావుకు సెక్రటరీ మర్యాదపూర్వకంగా ఫోన్ చేసి శుక్రవారం ఉదయం జెండా ఆవిష్కరణకు హాజరుకావాలని ఆహ్వానించారు. పంచాయతీల వద్ద స్వాతంత్య్రదినోత్సం నాడు సర్పంచ్‌లు జెండా ఆవిష్కరిస్తారని, గణతంత్ర దినోత్సవం నాడు పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరిస్తారని సెక్రటరీ సర్పంచ్‌కు తెలిపారు. దీంతో ఆవేశంతో ఊగిపోయిన టీడీపీ సర్పంచ్ మల్లేశ్వరరావు.. అలా అయితే నేను రాను. నేనే ఎగరెయ్యాలి. అలా అయితేనే నేను వస్తానంటూ సెక్రటరీకి బదులిచ్చాడు. ఊహించని పరిణామంతో ఏమి చేయాలో పాలుపోని సెక్రటరీ బిక్కుబిక్కుమంటూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభించారు. ఒక్కసారిగా కార్యక్రమం వద్దకు హడావుడిగా వచ్చిన టీడీపీ సర్పంచ్ చెప్పా పెట్టకుండా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించేశారు. దీంతో సెక్రటరీ నిస్సహాయ స్థితిలో జెండాకు సెల్యూట్ చేసి పక్కకు వచ్చారు. సర్పంచ్ తీరుతో అక్కడ ఉన్న స్థానికులు, సచివాలయ ఉద్యోగులు నివ్వెరపోయారు. ఇదెక్కడి చోద్యమంటూ ముక్కున వేలువేసుకున్నారు. విషయం బయటకు పొక్కడంతో గణతంత్ర దినోత్సవం రోజు దళిత ఉద్యోగికి జెండా ఆవిష్కరించే స్వేచ్ఛ కూడా లేదా సారూ అంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఓ పక్క దళితులకు మేం వ్యతిరేకం కాదంటూ టీడీపీ అగ్రనేతలు గొప్పలు పలుకుతుంటే.. ఆ పార్టీ సర్పంచ్ మాత్రం ఇలా ఎస్సీ మహిళా ఉద్యోగిని జెండా ఎగరెయ్యకుండా చెయ్యడం శోచనీయం.



కోయవారిపాలెం సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వీరమల్లేశ్వరరావు

ఏసు పవిత్ర హృదయం పుణ్యక్షేత్ర దశాబ్ది వార్షికోత్సవాలు



పెదకాకాని: ఏసు పవిత్ర హృదయ పుణ్యక్షేత్ర దశాబ్ది వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని నంబూరులో జరిగిన వార్షికోత్సవ వేడుకల చివరిరోజు శుక్రవారం ముఖ్య అతిథిగా మహాగణ చిన్న బత్తుని భాగ్యయ్య విచ్చేశారు. సమిష్టిబలి పూజ 45 మంది గురువులచే 30 మంది కన్యాస్త్రీలతో సమర్పించబడింది. బిషప్ మహాగణ చిన్నబత్తుని భాగ్యయ్య దివ్య బలిపూజ, సంఘ అభివృద్ధి, గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రార్థించే వారు ఎన్నో గొప్ప అద్భుతాలను చవి చూశారన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్రిస్టీనా మాట్లాడుతూ ప్రజలు ప్రభువు నందు భక్తిశ్రద్ధలతో జీవనం సాగించాలన్నారు. వేలాది మందిగా తరలివచ్చిన ప్రజలకు దశమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్‌ను, సంఘ సభ్యులను చర్చి కన్వీనర్ కూచిపూడి మోహన్‌రావు అభినందించారు. ఎస్‌సీజే సుపీరియర్ ఫాదర్ రెవరెండ్ మైకేల్ అగస్టిన్ భక్తులందరినీ ఆశీర్వదించి ప్రార్థించారు. దివ్య పూజ అనంతరం బిషప్ భాగ్యయ్య, హనీకృష్ణ, అతిథులను ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం అన్నసంతర్పణ జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు తేరు ప్రదక్షిణ పూజలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. తేరు ఊరేగింపు ఘనంగా జరిగింది.

విజ్ఞాన్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



విజ్ఞాన్ యూనివర్సిటీలో రిపబ్లిక్ డే వేడుకలలో వైస్ చాన్సలర్ నాగభూషణ్



రిపబ్లిక్ డే వేడుకలలో వంద అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీలో విద్యార్థులు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థుల 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ, ఎన్‌సీసీ విద్యార్థుల పరేడ్ ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ నాగభూషణ్ మాట్లాడుతూ గడిచిన 75 ఏళ్లలో మన దేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ మహనీయుల త్యాగాల వల్లనే దేశ స్వాతంత్య్రం సాధ్యమైందని, యువత దేశ నాయకులను గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు యంగ్ ఇండియాను నిర్మించాలని కోరారు. ఆయా విభాగాల డీన్లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేబ్రోలులో 'బజరంగ్ గణతంత్ర వేడుకలు'

చేబ్రోలు: దేశ స్వాతంత్య్రం కోసం మహనీయుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని జగన్నామ సంక్షేమ సంగమం శిబిరం వద్ద 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దాదాపు 200ఏళ్ల బ్రిటీష్ పరిపాలన నుంచి 1947 ఆగస్టు 15న విముక్తి లభించిందని, 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో బజరంగ్ ఫౌండేషన్ సిబ్బంది, మెడ్‌స్టార్ వైద్యులు, శ్రీలక్ష్మీ విజన్ ఐ కేర్ హాస్పిటల్ సిబ్బంది, ట్రి కాన్ క్లినిక్స్ ఫిజియోథెరపీ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగన్నామ సంక్షేమ సంగమం శిబిరం వద్ద జెండా ఎగురవేస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఎగ్జిబిషన్

పెదకాకాని: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని సీబీఎస్ఈ రీజనల్ ఆఫీసర్ శేఖర్‌చంద్ర అన్నారు. పెదకాకాని సెయింట్ జోసఫ్ సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఇన్వెంటర్స్ ఒయాసిస్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శేఖర్‌చంద్ర మాట్లాడుతూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎగ్జిబిషన్‌లు ఒక చక్కని వేదిక అన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవడంతో పాటు ఎగ్జిబిషన్‌లలో ప్రతిభను ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో జెస్యూట్ ఫాదర్ బి.అశోక్, ప్రాడ్జీ విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నరాణి జాయ్ పాల్గొన్నారు.



సెయింట్‌జోసఫ్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సీబీఎస్ఈ రీజనల్ ఆఫీసర్ శేఖర్